
ఎగ్జిబిషన్‌లో చేనేత వస్త్రాలను కొనుగోలు చేస్తున్న మహిళలు

ఆకట్టుకుంటున్న ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా

వనస్థలిపురం, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): వనస్థలిపురం ఓపెన్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన ఆల్‌ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా ఎగ్జిబిషన్ అండ్ సేల్ విశేషంగా ఆకట్టుకుంటుంది. ఈ ఎగ్జిబిషన్‌లో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్‌పూర్‌శారీస్, డిజైనర్‌శారీస్, కాంతావర్క్స్‌శారీస్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్‌శారీస్, లినెన్‌శారీస్, కలంకారీశారీస్, బెంగాల్ కాటన్‌శారీస్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనర్ బ్లౌస్స్, లక్నో చికెన్, బనారస్‌శారీస్, ఖాదీ మెటీరియల్, వన్ గ్రామ్ గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్ షీట్స్ కొండపల్లి టాయ్స్ ఇతర అనేక చేనేత ఉత్పత్తులు ప్రదర్శనలో ఉంచారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అక్బర్‌అలీ మాట్లాడుతూ చేనేత కళాకారులను ఆదుకునేందుకు ఏర్పాటు చేసిన హస్త కళా ప్రదర్శనను ఎల్బీనగర్ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా పేరుగాంచిన చేనేత ఉత్పత్తులను తమ ఎగ్జిబిషన్‌లో ఉంచామన్నారు. అన్నివర్గాల ప్రజలు కొనుగోలు చేసే విధంగా చేనేత ఉత్పత్తుల ధరలను అందుబాటులో ఉంచామని తెలిపారు. ఈ ప్రదర్శన ప్రతి రోజు ఉదయం 10.30ల నుంచి రాత్రి 9గంటల వరకు అందుబాటులో ఉంటుందని అక్బర్‌అలీ పేర్కొన్నారు.


పారిజాతారెడ్డిని కలిసి మొక్క అందజేస్తున్న తివారీ, చలపతిరావు తదితరులు

ఇంటర్నేషనల్ మేయర్స్ ఫోరమ్ సమ్మిట్‌కు పారిజాతారెడ్డికి ఆహ్వానం

● జూలై 2 నుంచి 4వ తేదీ వరకు జకార్తాలో సమావేశం

సరూర్‌నగర్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): జూలై 2వ తేదీ నుంచి 4వ తేదీ వరకు ఇండోనేషియాలోని జకార్తాలో యునైటెడ్ నేషన్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్ అండ్ సోషల్ ఎఫైర్స్ ఆధ్వర్యంలో జరుగనున్న ఇంటర్నేషనల్ మేయర్స్ ఫోరమ్ సమ్మిట్-2024కు హాజరు కావాల్సిందిగా బడంగ్‌పేట్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాతానర్సింహారెడ్డిని నిర్వాహకులు ఆహ్వానించారు. ఈ మేరకు శుక్రవారం ఆల్‌ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ ప్రతినిధులు తివారీ, చలపతిరావు తదితరులు పారిజాతారెడ్డిని కార్పొరేషన్ కార్యాలయంలోని ఆమె ఛాంబర్‌లో కలిసి ఆహ్వానం(లేఖ) అందజేశారు. అనంతరం ఆమెకు మొక్క అందజేసి అభినందనలు తెలియజేశారు. కాగా తనకు మేయర్స్ సమ్మిట్‌కు హాజరు కావాల్సిందిగా ఆహ్వానం అందడం పట్ల పారిజాతారెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ.. అక్కడ తెలుసుకున్న అంశాలను బడంగ్‌పేట్‌లోనూ అమలు చేయడానికి ప్రయత్నిస్తానని పేర్కొన్నారు. తనకు ఆహ్వానం పంపించిన నిర్వాహకులకు, అందజేసిన ప్రతినిధులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.


ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బలాల

మలక్‌పేటలో ఎంఐఎంతోనే అభివృద్ధి: ఎమ్మెల్యే బలాల

చాదర్‌ఘాట్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): మలక్‌పేట అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంఐఎం ప్రాతినిధ్యంలోనే అన్ని రకాల అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు జరగుతున్నాయని ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. శుక్రవారం మలక్‌పేటలోని పలు ప్రాంతాల్లో హైదరాబాద్ ఎంఐఎం ఎంపీ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీకి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసారి ఎన్నికల్లో కూడా ఎంపీగా అసదుద్దీన్ ఒవైసీని గెలిపించాలని ఆయన ఇంటింటి ప్రచారంలో ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు సైఫుద్దీన్ షఫీ, సయ్యద్అలీంతో పాటు పలువురు పాల్గొన్నారు.


బూత్ ఇన్‌చార్జిల సమావేశంలో మాట్లాడుతున్న డివిజన్ అధ్యక్షుడు శశిధర్‌రెడ్డి

కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమం సాధ్యం: శశిధర్‌రెడ్డి

దిల్‌సుఖ్‌నగర్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని కాంగ్రెస్ చైతన్యపురి డివిజన్ అధ్యక్షుడు కె.శశిధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చైతన్యపురి డివిజన్ బూత్ ఇన్‌చార్జిల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించడం కోసం ప్రతి కార్యకర్త కదం తొక్కాలన్నారు. గ్రూపు రాజకీయాలకు స్వస్తి పలికి, పార్టీ గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి వారిని కాంగ్రెస్ ఓటు బ్యాంక్‌గా మార్చాలన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్‌చారి, విజయ్, కౌశిక్, భాస్కర్, వినోద్‌కుమార్, జితేందర్, రాంరెడ్డి, యాదయ్య, శంకర్, చరణ్, వెంకన్ననాయక్, అరవింద్ పాల్గొన్నారు.

మేడే వాల్‌పోస్టర్ ఆవిష్కరణ


మేడే వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

అబ్దుల్లాపూర్‌మెట్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): ప్రపంచ కార్మిక దినోత్సవం (మేడే) వాల్‌పోస్టర్‌ను ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు అజ్మీర్ హరిసింగ్‌నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్ఎన్ఆర్ కాలనీలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై హరిసింగ్‌నాయక్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాదిరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రానికి ముందే ఏఐటీయూసీ ఆవిర్భవించిందన్నారు. కార్మికుల హక్కుల కోసం ఎందరో మహానీయులు ప్రాణత్యాగాలు చేసి కార్మిక చట్టాలను సాధించుకున్నారని తెలిపారు. 138వ మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నేతలు ప్రసాద్, రాములు, ఈశ్వరయ్య, నారాయణరెడ్డి, పుల్లయ్య, నిరంజన్, అనసూయ, భిక్షంనాయక్, వీరన్న, వినోద్‌నాయక్, శాంతమ్మ, రాజు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కాంగ్రెస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి


ఎంపీ రంజిత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న నాయకులు

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

● చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి

శంకర్‌పల్లి, ఏప్రిల్ 26 : కాంగ్రెస్ పార్టీతో అభివృద్ధి సాధ్యమని చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని మహలింగపురం గ్రామానికి చెందిన పలువురు మైనార్టీ నాయకులు ఎంపీ రంజిత్‌రెడ్డి సమక్షంలో శంకర్‌పల్లి పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల ఇన్‌చార్జి పామెన భీంభరత్, మండల అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, నాయకులు రవీందర్‌రెడ్డి, ఎజాస్, రాజు, కృష్ణారెడ్డి, శ్రీశైలం, రఘునందన్‌రెడ్డి పాల్గొన్నారు.

వేలకోట్లు ఉన్నా ప్రజాసేవ చేయలేని వ్యక్తి విశ్వేశ్వర్‌రెడ్డి

తాండూరురూరల్ : వేలకోట్లు ఉన్నా ప్రజాసేవ చేయలేని వ్యక్తి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అని, ఆయనకు ఓటు వేసి మీ అమూల్యమైన ఓటును వృథా చేసుకోవద్దని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మల్కాపూర్, కరన్‌కోట్ గ్రామాల్లో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీ మతంతో రాజకీయం చేస్తుందని విమర్శించారు. బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గతంలో ఎంపీగా ఉన్నప్పుడు చేవెళ్లకు చేసిందేమి లేదని ఎద్దేవచేశారు. వేలకోట్లు ఉన్నా ప్రజలకు సేవ చేయలేదన్నారు. మరోసారి చేవెళ్ల ప్రజలు ఆశీర్వదించి ఎంపీగా గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సహకారంతో తాండూరు అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

చేవెళ్ల ఎంపీగా రంజిత్‌రెడ్డిని గెలిపించండి

ఎల్బీనగర్ : సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలను కొనసాగించడానికి ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీగా రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ సరూర్‌నగర్ డివిజన్ నాయకులు తెలిపారు. సరూర్‌నగర్‌లోని చౌడి, శివాలయం పరిసర ప్రాంతాల్లో కాంగ్రెస్ నాయకులు బేరే బాలకిషన్, పారుపల్లి దయాకర్‌రెడ్డి, ఆకుల అరవింద్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు శంకర్‌యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతున్న భావి భారత ప్రధాని రాహుల్ గాంధీకి మద్దతుగా చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్‌రావు, ఇమ్రాన్, నహీమ్, అలీభాయ్, షఫీ, భాస్కర్, గుల్షన్ పాల్గొన్నారు.


సరూర్‌నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆల్విన్‌కాలనీలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

హైదర్‌నగర్ : చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి మద్దతుగా ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, కృష్ణముదిరాజ్‌తో కలిసి ధరణినగర్‌లో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రామకృష్ణగౌడ్, సమ్మారెడ్డి, పాండుగౌడ్, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్, సంగమేష్, అగ్రవాసు, బాలస్వామి, రాజబాబు ఉన్నారు.

ఈనెల 30, మే 5న మహేశ్వరంలో సీఎం పర్యటన: కేఎల్లార్

మహేశ్వరం : చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 30, మే 5వ తేదీన మహేశ్వరం నియోజకవర్గంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనలు ఉంటాయని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్ అన్నారు. శుక్రవారం తుక్కుగూడలోని నియోజకవర్గ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రంగంలోకి గిగుతున్నారని అందు కోసం ఈనెల 30, మే 5న నియోజకవర్గంలోని మీర్‌పేట, బడంగ్‌పేట, సరూర్‌నగర్, ఎల్బీనగర్, మహేశ్వరం, తుక్కుగూడ, కందుకూరుల్లో సీఎం రోడ్‌షోతో పాటు కార్నర్ మీటింగ్‌లు ఉంటాయన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ వకుళాభరణం

యజ్ఞాలు, హోమాలు సకలజనుల శుభం కోసమే

● డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

ఎల్బీనగర్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): సనాతన హైందవ ధర్మం అందించిన యజ్ఞాలు, హోమాలు సకల జనుల శుభం కోసమే అని బీసీ కమిషన్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. శైవక్షేత్ర పీఠాధిపతులు శివస్వామీజీ మంగళశాసనాలతో శైవక్షేత్ర వనితశక్తి సంస్థ ఆధ్వర్యంలో జూన్ 14న ఆర్కేపురంలోని శైవక్షేత్ర పీఠంలో నిర్వహించనున్న దుర్గా సప్తశతి చండీహోమం వాల్‌పోస్టర్‌ను వకుళాభరణం కృష్ణమోహన్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించడానికి హోమాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో వనితశక్తి మేనేజింగ్ డైరెక్టర్ హైమ, పీఠం మేనేజర్ వి.కోటేశ్వర్‌రావు, ధర్మోరక్షిత: ట్రస్ట్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఎల్.వి.కుమార్, ఆనంద్‌బాబు, సత్యలక్ష్మి, రేణుక, మధుసూదన్‌గౌడ్ పాల్గొన్నారు.


మీర్‌పేట్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నేతలు

బీసీ బిడ్డ కాసానిని ఆదరించండి

● మీర్‌పేట్ మేయర్, డిప్యూటీ మేయర్ విజ్ఞప్తి

సరూర్‌నగర్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల నుంచి బీఆర్ఎస్ తరఫున పోటీ చేస్తున్న బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని మీర్‌పేట్ మేయర్ దుర్గాదీప్‌లాల్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్‌రెడ్డి ఓటర్లను కోరారు. శుక్రవారం బీఆర్ఎస్ మీర్‌పేట్ మహిళా విభాగం అధ్యక్షురాలు సునీతాబాల్‌రాజ్ ఆధ్వర్యంలో కాసానిని గెలిపించాలని కోరుతూ ఇక్కడి శివాలయంలో పూజలు నిర్వహించి, అనంతరం పలు కాలనీల్లో పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీమంత్రి సబితారెడ్డి మహేశ్వరం నియోజకవర్గాన్ని బీఆర్ఎస్‌కు కంచుకోటగా తయారు చేశారని, ఎంపీ ఎన్నికల్లో ఇక్కడ కాసానికి భారీ మెజారిటీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, పార్టీ మీర్‌పేట్ శాఖ అధ్యక్షుడు అర్కల కామేశ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ లావణ్యబీరప్ప, పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు పి.విజయలక్ష్మి, కార్పొరేటర్లు అనిల్‌యాదవ్, నవీన్‌గౌడ్, నాయకులు పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.


అల్వాల్‌లో ఎన్నికల ప్రచారంలో మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్


ప్రచారంలో ఈటల జమున, కార్పొరేటర్ శ్రీవాణి

ప్రజలకు అందుబాటులో ఉంటా.. ఆశీర్వదించండి

● మల్కాజిగిరి లోక్‌సభ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్

అల్వాల్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం అల్వాల్ సర్కిల్ పరిధిలోని అల్వాల్, వెంకటాపురం డివిజన్‌లో ఆయన నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ.. కేంద్రంలో మోదీ సర్కార్ ఉంటేనే దేశం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. మూడోసారి ప్రధానిగా నరేంద్రమోదీని చేయడానికి ప్రజలందరూ పెద్దఎత్తున ఎన్నికల్లో పాల్గొని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఈటల కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ కౌన్సిలర్ నిమ్మ కృష్ణారెడ్డి, చింతల మాణిక్యారెడ్డి, శేఖర్, రవికిరణ్, లక్ష్మణ్, మురళీ, మహేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, సుజాత పాల్గొన్నారు.

ఈటల జమున ప్రచారం

రామంతాపూర్, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): రామంతాపూర్ డివిజన్ ఇందిరానగర్‌లో ఈటల రాజేందర్‌కు మద్దతుగా ఆయన సతీమణి జమున, కార్పొరేటర్ బండారు శ్రీవాణితో కలిసి ప్రచారం నిర్వహించారు. కమలం గుర్తుపై ఓటు వేసి ఈటల రాజేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి, నాయకులు జగదీష్, బాలకృష్ణగౌడ్, వెంపాటి శ్రీనివాస్, మంగాగౌడ్, అంబటి భాగ్యలక్ష్మి, వీణ తదితరులు పాల్గొన్నారు.

ఈటలకు మద్దతుగా భేతి..

కాప్రా, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి శుక్రవారం హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలో ప్రచారం నిర్వహించారు. కైలాసగిరి, రాజీవ్‌నగర్, ఇందిరానగర్, నవోదయనగర్‌లో ఆయన పాదయాత్ర చేసి కరపత్రాలను అందజేశారు. కమలం గుర్తుకు ఓటు వేసి ఈటల రాజేందర్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు మహేష్, నాయకులు రమేష్, లక్ష్మణ్, నవీన్ యాదవ్, రాజేశ్వర్, మురళీచారి పాల్గొన్నారు.

మౌలాలి, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి లోక్‌సభ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా మౌలాలి డివిజన్‌లోని మారుతీనగర్‌లో బీజేపీ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ యాదవ్‌తో కలిసి ఆంజనేయులు, రవీందర్, శ్రీనివాస్ గుప్త ఆనంద్‌ల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.


హెచ్‌బీ కాలనీలో ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి తదితరులు

బీజేపీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండాను గెలిపించండి

మోమిన్‌పేట్/ధారూరు/కులకచర్ల, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): బీజేపీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు శుక్రవారం పలుచోట్ల ప్రచారం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అభివృద్ధి, సంక్షేమ ఫలాలను నేరుగా పేదలకు అందిస్తున్న బీజేపీ ప్రభుత్వానికి మరోసారి అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు. మోమిన్‌పేట్ మండలంలోని అమ్రాదికుర్దు, అమ్రాదికలాన్ గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో బీజేపీ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లేశ్‌యాదవ్, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు మహిపాల్, బీజేవైఎం మండల అధ్యక్షుడు ఆశిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్‌రెడ్డి, కార్యదర్శి నర్సింహారెడ్డి, వెంకట్‌రెడ్డి, బూత్ అధ్యక్షుడు రాజశేఖర్, సంగమేశ్, సంగారెడ్డి, గణేశ్, చెన్నారెడ్డి, రమేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు. ధారూరు మండల పరిధిలోని ఎబ్బనూర్, బాచారం గ్రామాల్లో ఎం.రమేశ్, వివేకానందరెడ్డి, పాండుగౌడ్, సుచరితారెడ్డి, విశ్వనాథం, రాజేందర్‌గౌడ్, రాజునాయక్, విజయలక్ష్మి, సాయిగౌడ్, వి.నందు, కృష్ణ, జగదీశ్వర్, అనిల్‌గౌడ్, గిరి, శ్రీకాంత్‌గౌడ్, పరమేశ్, శివ ప్రచారం చేశారు. కులకచర్ల మండలంలోని చెల్లాపూర్ గ్రామంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్యరెడ్డి, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మహిపాల్, మండల ప్రధాన కార్యదర్శులు హనుమంతు, నర్సింహారెడ్డి, బీజేవైఎం పరిగి అసెంబ్లీ కన్వీనర్ మహిపాల్, మండల కోశాధికారి కె.మహిపాల్ ప్రచారం చేశారు.


అమ్రాదికుర్దు గ్రామంలో ఉపాధి కూలీలకు కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న నాయకులు

పిల్లలకు హరేకృష్ణ సాంస్కృతిక శిక్షణ శిబిరం

● మే 2 నుంచి ప్రారంభం

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 26 (ఆంధ్రజ్యోతి): హరేకృష్ణ మూవ్‌మెంట్ సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో మే 2 నుంచి 25వ తేదీ వరకు "సాంస్కృతిక శిక్షణ శిబిరం-2024" నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్, షెడ్యూల్‌ను బంజారాహిల్స్ హరేకృష్ణ స్వర్ణ దేవాలయంలో శుక్రవారం హరేకృష్ణ మూవ్‌మెంట్ హైదరాబాద్ అధ్యక్షుడు సత్యగౌర చంద్రదాస ప్రభుజీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో ఆధ్యాత్మికత, ఆచార వ్యవహారాలను పెంపొందించే లక్ష్యంతో చాలా ఏళ్లుగా సాంస్కృతిక శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇతర వివరాలకు 81436 55188లో సంప్రదించాలని సూచించారు.



హరేకృష్ణ కల్చర్ క్యాంప్ పోస్టర్ విడుదల చేసిన హరేకృష్ణ మూవ్‌మెంట్ హైదరాబాద్ అధ్యక్షుడు సత్యగౌర చంద్రదాస ప్రభుజీ

సాంస్కృతిక శిక్షణ శిబిరం నిర్వహించే ప్రదేశాలు

- హరే కృష్ణ గోల్డెన్ టెంపుల్, బంజారాహిల్స్
- హరేకృష్ణ హెరిటేజ్ టవర్ - కోకాపేట
- హరేకృష్ణ కల్చరల్ సెంటర్-కంది, సంగారెడ్డి
- వైశ్య హాస్టల్, కాచిగూడ
- మాగ్నాస్ మెజెస్టిక్ మెడోస్, కొల్లూరు
- రాజుపుష్ప అట్రియా-గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్స్, కోకాపేట



యూపీఎస్సీ ర్యాంకర్‌కు గవర్నర్ అభినందనలు

పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ కుంట్లూర్‌లోని సన్‌రేస్ స్కూల్ కరస్పాండెంట్ గాడిపర్తి గిరిధర్‌మణిదీపికల కూతురు గాడిపర్తి సాహి దర్శిని ఇటీవల విడుదల అయిన యూపీఎస్సీ సివిల్ సర్వీస్ పరీక్షల్లో 112 ర్యాంక్ సాధించింది. ఆల్ ఇండియా 112 ర్యాంక్ సాధించిన దర్శినితో పాటు ఆమె తల్లిదండ్రులను రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ రాజ్‌భవన్‌లో అభినందించారు. - అబ్దుల్లాపూర్‌మెట్, ఆంధ్రజ్యోతి


రాష్ట్ర వ్యాప్తంగా టీఎస్ఎండీసీ నిర్వహిస్తున్న ఇసుక క్వారీలో అక్రమంగా వసూళ్లను అరికట్టాలని కోరుతూ టీఎస్ఎండీసీ ఇన్‌చార్జి ఎండీ, ప్రిన్సిపల్ సెక్రటరి మహేష్‌దత్ ఎక్కాకు వినతి పత్రం అందజేస్తున్న లారీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ తదితరులు - వనస్థలిపురం, ఆంధ్రజ్యోతి

హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా సురేష్



చాదర్‌ఘాట్, ఏప్రిల్ 26(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా సీహెచ్ సురేష్‌ను నియమిస్తూ కమిటీ అధ్యక్షుడు వలీ ఉల్లా సమీర్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా సురేష్ మాట్లాడుతూ మలక్‌పేటలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు, హైదరాబాద్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వలీ ఉల్లా సమీర్ గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు.

అంబేడ్కర్ వర్సిటీ బీఎడ్(ఓడియల్) వెబ్ ఆప్షన్

● చివరి తేదీ ఏప్రిల్ 30

హైదరాబాద్ సిటీ : డా.బి.ఆర్.అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 2023-24 విద్యా సంవత్సరానికి బీఎడ్(ఓడియల్) ఆన్‌లైన్ వెబ్ ఆప్షన్ కోసం ఏప్రిల్ 30వ తేదీలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని విద్యార్థి సేవల విభాగం డైరెక్టర్ డా.ఎల్వీకే రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. మెరిట్ ర్యాంక్‌లు, రిజర్వేషన్ల ప్రకారం సీట్ల కేటాయింపు జరుగుతుందని, ఎంపికైన అభ్యర్థుల జాబితాను మే 8న విశ్వవిద్యాలయ వెబ్ సైట్‌లో పొందుపరుస్తామని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం విశ్వవిద్యాలయ పోర్టల్‌ను www.braouonline.in lôý§' www.braou.ac.in ను సందర్శించాలని ఆయన సూచించారు.

పీహెచ్‌డీ దరఖాస్తులకు అంబేడ్కర్ వర్సిటీ ఆహ్వానం

● మే 3 చివరి తేదీ

హైదరాబాద్ సిటీ : డా.బి.ఆర్.అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 2023-24 విద్యా సంవత్సరానికి పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశానికి అర్హులైన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు విశ్వవిద్యాలయ అధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు విశ్వవిద్యాలయ వెబ్ పోర్టల్ ww-w.braou.ac.in(లేదా) www.braouline.inలో ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. ఎంట్రన్స్ ఫీజు రూ.1500, ఎస్సీ ఎస్టీ దివ్యాంగులకు రూ. వెయ్యి నిర్ణయించినట్లు తెలిపారు. దరఖాస్తులకు మే 3చివరి తేదీ అని, పరీక్ష మే 25న హైదరాబాద్ కేంద్రంలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఉంటుందని వారు తెలిపారు. వివరాల కోసం 040-23680411/498/240లో సంప్రదించవచ్చని సూచించారు.